సహజ వనరులు – గాలి, నీరు

(3–5 తరగతుల వరకు)

1. మనచుట్టూ గాలి ఉందని ఎలా చెప్పవచ్చు?

జ. ఎ) చెట్ల కొమ్మల కదలికలు

బి) మన శరీరానికి గాలి తగిలినపుడు

2. కాగితం పువ్వును చేత్తో పట్టుకొని పరిగెత్తితే అది తిరగడానికి కారణం ?

జ. గాలి వల్ల తిరుగుతుంది.

3. ఖాళీ వస్తువులు దేనితో నిండి ఉటాయి?

జ. గాలితో

4. నీటిలో కరిగి ఉన్న గాలిని ఉపయోగించుకొని జీవించేది?

జ. చేపలు

5. మండుతున్న కొవ్వొత్తిపై గాజు గ్లాసును బోర్లించిన అది కొద్దిసేపు మండి ఆరిపోవడానికి కారణం?

జ. గాజు గ్లాసులో గాలిలేకపోవడం వల్ల

6. పాలిథీన్ సంచిలోకి గాలి ఊది దాని మూతి భాగాన్ని దారంతో బిగించిన ఆ పాలిథిన్ సంచి ఉబ్బి పెద్దదిగా కన్పిస్తుంది. ఈ ప్రయోగం ద్వారా గమనించిన అంశం ?

జ. గాలి స్థలాన్ని ఆక్రమిస్తుంది

7. ఖనిజాలను భూమి లోపలి నుంచి వెలికితీసే వారిని ఏమంటారు?

జ. గని కార్మికులు

8. విత్తనాలను నీటితో బురదగా ఉన్న నేలలో వేసిన మొలకెత్తవు, కారణం?

జ. విత్తనాలకు గాలి లభించక

9. ఎటువంటి నేలలో విత్తనాలు వేసిన అవి మొలకెత్తుతాయి?

జ. తడిగా ఉన్న నేలలో

10. తాజ్‌మహల్, కుతుబ్‌మినార్, వంటి పురాతన కట్టడాలు వాటి సహజత్వాన్ని కోల్పోయి రంగు మారడానికి కారణం ?

జ. గాలి కాలుష్యం

11. పారిశ్రామిక విప్లవం తర్వాత ఏ దేశంలో పరిసరాలతోపాటు అక్కడ నివసిస్తున్న తెలుపురంగు మాత్‌లు నలుపు రంగుకి మారాయి?

జ. బ్రిటన్

12. పూర్వం ఇంట్లోకి వెలుతురు రావడానికి పై కప్పుకు గాజుపలకలనుపయోగించి వేటిని ఏర్పాటు చేసేవారు?

జ. స్కైలైట్స్ (ఆకాశదీపాలు)

13. కలుషిత గాలి పీల్చడం వల్ల ఏ వ్యాధులు వస్తాయి?

జ. శ్వాస సంబంధమైనవి

14. గాలికాలుష్యం వల్ల చెట్లు,భవనాలు ఏ రంగులోకి మారుతాయి?

జ. నలుపు రంగులోకి

15. శిలాజ ఇంధనాలు మండించడం వల్ల ఏ వాయువులు ఆమ్ల వర్షాలకు దారితీస్తాయి?

జ. సల్ఫర్ సంబంధిత వాయువులు

16. ఓజోన్ పొర దెబ్బతినడానికి కారణం?

జ. క్లోరో ఫ్లోరో కార్బన్

17. గృహాలలో వాడే రిఫ్రిజరేటర్‌లు, ఎయిర్ కండిషన్‌లు విడుదల చేసే వాయువు ?

జ. క్లోరో ఫ్లోరో కార్బన్

18. వాతావరణంలో ఓజోన్ పొర వినాశనానికి కారణమైన C.F.C వల్ల భూఉపరితలం ఉష్ణోగ్రత ?

జ. ఉష్ణోగ్రత పెరుగుతుంది.

19. రక్తంలోని హిమోగ్లోబిన్‌తో కలిసి కార్బాక్సీ హిమోగ్లోబిన్ అనే విషపదారాన్ని ఏర్పరచే వాయువు?

జ. కార్బన్ మోనాక్సైడ్

20. స్వచ్ఛమైన గాలిని పీల్చడానికి పట్టణాలలో అందుబాటులో ఉండేవి?

జ. ఆక్సిజన్ క్లబ్‌లు

21. ఢిల్లీలో వాహనాలకు ప్రస్తుతం CNG ఉపయోగిస్తున్నారు. CNG అంటే ?

జ. కంప్రెస్‌డ్ నాచురల్ గ్యాస్

22. L.P.G. పూర్తిపేరు ?

జ. లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్

23. వాతావరణంలో అల్పపీడనం, వాయు గుండం సంభవించడానికి గల కారణం ?

జ. వేడిగాలి తేలికగా మారి పైకి వెళ్ళడం,
చల్లని బరువైన గాలి ఆ ఖాళీలోకి రావడం

24. ఇంట్లోకి ధారాళంగా గాలి రావాలంటే కిటికీలు, గుమ్మాలు ఎలా నిర్మించాలి?

జ. ఎదురెదురుగా

25. వంటగది, ఇతర గదుల నుంచి గాలిని వేగంగా బయటకి పంపడానికి వేటిని ఉపయోగిస్తారు?

జ. ఎగ్జాస్ట్ ఫ్యాన్‌లు

26. ఏ ప్రాంతంలోని వర్షాధార అడవుల వల్ల ప్రపంచంలో 1/3 వంతు ఆక్సిజన్ లభిస్తుంది?

జ. అమెజాన్ నదీ పరీవాహక ప్రాంతం

27. అడవుల నరికివేత వల్ల ఉష్ణోగ్రత పెరిగేటట్లు చేసేది?

జ. కార్బన్ డై ఆక్సైడ్

28. ఇంటిపై ఉన్న వెంటిలేటర్ల ద్వారా బయటకు వెళ్ళే గాలి ?

జ. వేడిగాలి

29. కిటికీల ద్వారా ఇంట్లోకి వచ్చేగాలి ?

జ. చల్లని బరువైన గాలి